
మొగుడంపల్లి మండలం విటునాయక్‌తండాలో..


తండాలో బీఆర్ఎస్ మ్యానిఫెస్టో వివరిస్తున్న నాయకులు


జహీరాబాద్ : మినీ మహీంద్రా కాలనీలో ప్రచారం

# కేసీఆర్ హామీలపై ప్రచారం

- బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు
- జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల్లో జోరుగా ప్రచారం
- జహీరాబాద్‌లో ప్రచారం చేసిన మాణిక్‌రావు సతీమణి మధులత

జహీరాబాద్/ కోహీర్, నవంబర్ 25 : బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు గెలుపు కోసం కార్యకర్తలు, నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రచారం చేస్తున్నారు. శనివారం జహీరాబాద్ పట్టణంతోపాటు వివిధ గ్రామాలు, మొగుడంపల్లి మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేస్తున్నారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి, మాణిక్‌రావుని గెలిపించాలని ఓటర్లను కోరారు. బీఆర్ఎస్ అధికారంలోకి రాగానే ప్రజా సంక్షేమానికి రూపొందించిన ఎన్నికల మ్యానిఫెస్టో పథకాలను అమలు చేస్తారన్నారు. వంట గ్యాస్ సిలిండరు రూ.400 ఇస్తామని, పెన్షన్ రూ. 5016 చెల్లిస్తుందన్నారు. కేసీఆర్ బీమా అమలు చేసి, ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక భరోసా కల్పిస్తామన్నారు. కేసీఆర్ ఆరోగ్య బీమాలో రూ.15 లక్షల సాయం చేస్తారన్నారు. సౌభాగ్యలక్ష్మి పథకంలో మహిళలకు నెలకు రూ. 3వేలు ఇస్తారన్నారు. రైతు బంధు ఎకరానికి రూ. 16వేలు చెల్లిస్తారని, అగ్రవర్ణాల్లో పేదల కుటుంబాల విద్యార్థులకు నియోజకవర్గంలో గురుకుల పాఠశాల ఏర్పాటు చేస్తారన్నారు. అసైన్డ్ భూములపై రైతులకు సీఎం కేసీఆర్ పూర్తి పట్టాహక్కులు కల్పిస్తారని వివరించారు. గ్రామాల్లో మహిళల సంఘాలకు సొంత భవనాలు నిర్మిస్తారని ప్రచారం చేశారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓట్లు వేసి మాణిక్‌రావును గెలిపించాలని కోరారు. జహీరాబాద్‌లోని గడీలో మాణిక్‌రావు సతీమణి మధులత ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. పస్తాపూర్‌లో బీఆర్ఎస్ నేత పురోషోత్తంరెడ్డి ప్రచారం చేశారు. మొగుడంపల్లి మండలం సజ్జారావుపేటతండాలో బీఆర్ఎస్ నాయకులు సంజీవ్‌కుమార్, ఖీరు, జ్ఞానేందర్, విట్టునాయక్‌తండాలో నరేశ్ ప్రచారం చేశారు.


కోహీర్ : రాజనెల్లిలో కూలీలకు మ్యానిఫెస్టో అందజేత

### గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రచారం

కోహీర్ మండలంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటేసి మాణిక్‌రావుకు గెలిపించాలని కోరారు. ఓడిపోయే పార్టీలకు ఓటేసి ఓటును వృథా చేసుకోవద్దన్నారు. ప్రచారంలో పీఏసీఎస్ చైర్మన్ స్రవంతిరెడ్డి, నాయకులు మ్యాథరి ఆనంద్, నర్సింహులు, లక్ష్మణ్ పాల్గొన్నారు.


జహీరాబాద్ : గడీలో ప్రచారం చేస్తున్న మాణిక్‌రావు సతీమణి మధులత, మహిళలు


జహీరాబాద్ : పస్తాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు పురుషోత్తంరెడ్డి

## బీఆర్ఎస్‌ను ఆశీర్వదించండి

- గౌడ కులస్తుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి
- బేవరేజస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవీప్రసాద్‌రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్


గౌడ కులస్తుల సమ్మేళనంలో మాట్లాడుతున్న దేవీప్రసాద్‌రావు

జహీరాబాద్, నవంబర్ 25 : గౌడ కులస్తుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారని బేవరేజస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, ఎన్నికల ఇన్‌చార్జి దేవీప్రసాద్‌రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ తెలిపారు. శనివారం జహీరాబాద్‌లోని అతిథి హోటల్‌లో గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గౌడ కులస్తుల సంక్షేమానికి కొత్తగా కల్లు పాలసీ తెచ్చారని, హైదరాబాద్‌లో నీరా కేంద్రం ఏర్పాటు చేసి గీత వృత్తిని ప్రోత్సహించారన్నారు. గౌడ కులస్తులు కారు గుర్తుకు ఓటేసి మాణిక్‌రావును గెలిపించాలని కోరారు.

### గిరిజనుల దైవాన్ని అవమానించిన

## కాంగ్రెస్‌కు ఓట్లతో బుద్ధి చెప్పాలి


జహీరాబాద్‌లో మాట్లాడుతున్న గిరిజన నేత శ్రీనివాస్‌నాయక్

జహీరాబాద్, నవంబర్ 25 : సేవాలాల్ మహారాజ్‌ను అవమానించిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి గిరిజనులు ఎన్నికల్లో ఓట్లతో బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ నేత శ్రీనివాస్‌నాయక్ పిలుపునిచ్చారు. శనివారం జహీరాబాద్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. నారాయణఖేడ్‌లో రేవంత్‌రెడ్డి సేవాలాల్ చిత్రపటాన్ని తీసుకోకుండా ఆవమానించారన్నారు. కాంగ్రెస్ నేతలు ఇప్పుడు గిరిజనులను ఆవమానిస్తున్నారని, అధికారంలోకి వస్తే దాడులు పెరిగితే అవకాశం ఉందన్నారు. సమావేశంలో మాజీ కౌన్సిలర్ మోతీరాం, బీఆర్ఎస్ నాయకులు వాసునాయక్, చందర్ చౌహన్, రాఘునాథ్‌రాథోడ్, మధు తదితరులు ఉన్నారు.


జహీరాబాద్ : మాణిక్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన శేకాపూర్ గ్రామానికి చెందిన మైనార్టీ నాయకులు

# మైనార్టీ సంక్షేమానికి కృషి

- బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు
- గులాబీ కండువా కప్పుకున్న మైనార్టీలు, జీర్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నేతలు

జహీరాబాద్, నవంబర్ 25 : మైనార్టీ సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేసిందని, ఎన్నికల్లో కారు గుర్తుకు ఓట్లు వేసి ఆశీర్వదించాలని బీఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు కోరారు. శనివారం జహీరాబాద్ పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శేకాపూర్ గ్రామానికి చెందిన మైనార్టీ నాయకులు మాణిక్‌రావు, టీఎస్ఐడీసీ చైర్మన్ తన్వీర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. శేకాపూర్ గ్రామనికి చెందిన కాంగ్రెస్ నాయకులు షాబొద్దీన్, గౌసోద్దీన్, రియాజ్, శంషోద్దీన్, నజీర్, షమీ, ఉద్దీన్, సత్తార్, రాములు, బక్కప్ప, జైపాల్, ఇసాం, నవీన్, జైరాజ్‌తోపాటు పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యుడు షేక్ ఫరీద్, బీఆర్ఎస్ నాయకులు తట్టు నారాయణ, మశ్చేందర్, చిన్నరెడ్డి, అజీమొద్దీన్, మహబూబ్‌ఖాన్, విజేందర్‌రెడ్డి, రావూఫ్ తదితరులు పాల్గొన్నారు.


### అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తాం


★ సొంతూరు ఝరాసంగంలో మాణిక్‌రావు ప్రచారం

ఝరాసంగం, నవంబ ర్25 : అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తానని బీఆర్ఎస్ అభ్యర్థి మాణిక్‌రావు అన్నారు. మాణిక్‌రావు తన సొంతూరు ఝరాసంగం మండలకేంద్రంలో డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, సీడీసీ చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు, గ్రామాల్లో జరిగిన అభివృద్ధికి ఇంటింటికీ వివరిస్తూ కారు గుర్తుకు ఓటేసేలా చైతన్యపర్చాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటేశం, సర్పంచ్‌లు జగదీశ్వర్, ఓంప్రకాశ్‌పాటిల్, జడ్పీటీసీ వినీలానరేశ్, ఎంపీటీసీ రజినీప్రియాసంతోశ్‌పాటిల్, నాయకులు శివశంకర్ పాటిల్, అనిల్ పాటిల్, ఎజాజ్ బాబా, సంగమేశ్వర్ పాటిల్, హఫీజ్ పహిల్వాన్ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు

బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్శితులై ఝరాసంగం మండలం జీర్లపల్లికి చెందిన కాంగ్రెస్ నాయ కులు భాస్కర్, అబ్రహం, సిద్ధు, ప్రేమ్‌కుమార్‌తోపాటు పలువురు మాణిక్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి పని చేయాలని కోరారు.


ఝరాసంగంలో మాణిక్‌రావును సన్మానించిన బీఆర్ఎస్ నాయకులు


ఝరాసంగంలో ఓటు అభ్యర్థిస్తున్న కొనింటి మాణిక్‌రావు


ఝరాసంగం : మాణిక్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన జీర్లపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు